


నవభూమి
కరీంనగర్
అనుబంధం
09 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


## గణేష్ ఉత్సవాలకు పకడ్బందీ

# ఏర్పాట్లు చేయాలి



**కోల్‌సిటీ, –నవభూమి:** రామగుండం నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవా లని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సిం గ్ రాజ్‌ఠాకూర్ వివిధశాఖ అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులకు సూచించా రు. శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో గణపతి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనంపై మున్సిపల్ కార్పొ రేషన్, సింగరేణి, ఆర్‌ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీ సీ, పోలీస్, గణేష్ ఉత్సవ సమితి, విశ్వ హిందు పరిషత్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల ప్రారంభం అయ్యే శనివా రం నుంచే నగరంలో పండుగ వాతావరణం కనిపిం చేలా కూడళ్లను సీరిస్ బల్బులతో అందంగా అలంక రించాలన్నారు. నిమజ్జనం రోజున గోదావరివంతెన, ప్రధాన చౌరస్తాలో అదనపు లైటింగ్‌కు, లైటింగ్‌కు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల గురించి ఎన్‌పీడీసీ ఎల్ సీఎండీతో ఎమ్మెల్యే మాట్లాడారు. నిమజ్జనానికి సంబంధించి రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించిన గణనాథులే కాకుండా శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, మందమర్రి నుంచి పెద్దసంఖ్యలో గణనాథులు వస్తున్న దృష్ట్యా ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మండపాల నిర్వా హకులు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు ఉన్న అన్ని మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తామని పేర్కొన్నారు. గోదావరిలో వరద ప్రవాహం దృష్ట్యా వంతెనపై నుంచే నిమజ్జనం ఉంటుందని, నదిలోకి ఎవరిని అనుమతించరన్నారు. ఈ సమావేశంలో మేయర్ బంగి అనీల్ కుమార్, కమిషనర్ శ్రీకాంత్, ఏసీపీలు మడక రమేష్, నర్సిం హులు, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్ రావు, రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ కుమా రస్వామి, సింగరేణి ఎస్ఈ చంద్రశేఖర్, డిప్యూటీ ఎస్ఈ జే శ్రీనివాస్, వసంత్‌కుమార్, ఎన్‌టీ పీసీ అధికారులు సూర్యనారాయణ, ఆర్‌ఎఫ్‌సీఎల్ అధికారులు శుక్ల, వంశీకృష్ణ, డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ హరీష్, ఫైర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురుమ సతీష్, జలేందర్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



రావయ్యా..ఉండ్రాలయ్యా



# నమామి విఘ్నేశ్వర



**కరీంనగర్ –నవభూమి:** మున్నూట అరవై కోట్ల దేవతలకు ముందు గణపతి అని చెప్పుకునే వినాయకునికి సంబంధించిన వినాయక చవితి పండుగను శనివారం జరుపుకోనున్నారు. వినాయక జననం, దేవతా గణాధిపత్యం పొందిన సందర్భంగా తొమ్మిది రోజులు ఉత్సవాలు జరిగి నందుకే నవరాత్రులు నిర్వహిస్తారని ప్రతీతి. నవరాత్రుల అనంతరం వినాయక విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు.పర్వదినాన్ని ఇలా ఆచరించాలి మట్టి ప్రతిమలు తెచ్చుకొని అభిషేక అర్చనలు నిర్వహించాలి. 21 రకాల పత్రితో పూలు, పండ్లు, కుడుములు, ఉండ్రాళ్లు, వెలగపండు, పాయసం, మక్క వెన్నులు వంటి పదార్థాలు నైవేద్యంగా సమర్పించాలి. గృహాల్లో నవరాత్రులు జరుపలేని వారు సాయంత్రం లేదా మరుసటి రోజు ఉద్వాసన పూజ చేయాలి.పెద్ద ఎత్తున మంటప నిర్మాణాలు జిల్లాలో పెద్ద ఎత్తున మంటప నిర్మాణాలు చేశారు. ప్రధాన కూడళ్లు, ఆలయాల్లో భారీ విగ్రహాలను నెల రోజుల ముందు నుంచే సిద్ధం చేశారు. వివిధ సైజుల్లో అన్ని హంగులతో, పలు రూపాల్లో ఉన్న విగ్రహాలు మంటపాలకు తరలించారు. అబ్బురపరిచే సెట్టింగులు వేశారు. తొమ్మిది రోజులు పూజలు, అభిషేకాలు, హెూమాలు, అన్నదానాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది.మార్కెట్‌లో సందడి మార్కెట్‌లో గురువారం నుంచే అమ్మకాలు ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు జిల్లా కేంద్రానికి వచ్చి పత్రి, విగ్రహాలు, పూలు, పండ్లు, అలంకరణ సామగ్రిని అమ్ముతున్నారు. గజమాలలు, దండలకు గిరాకీ ఉంది. పూజా సామగ్రి షాపులు జనంతో కిక్కిరిసి పోతున్నాయి.శుక్రవారం మార్కెట్‌లో అమ్మకాలు జోరు సాగింది. నగరంలోని పలు ప్రధాన కూడళ్లు, ప్రత్యేక ప్రాంతాల్లో, నగర శివారు ప్రాంతాల్లో వినాయక విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో మంటపాలకు తరలిస్తున్నారు. అలాగే పలు స్వచ్ఛంద, ధార్మిక, ఆధ్యాత్మిక, సేవా సంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి




**పెద్దపల్లి –నవభూమి:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కలె క్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించా రు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సాం ఘిక సంక్షేమ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో అదనపుకలెక్టర్ జెఅరుణశ్రీ కలిసి సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పంచాయతీరాజ్ అధికా రులు పర్యటించి కావలసిన మౌలిక సదుపా యాల వివరాలు సేకరించి వాటికి ఎస్టిమేషన్ వేసి పనులను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లు, పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బల్దియా అధికారులు, ఉద్యోగుల ధర్నా

**కరీంనగర్ –నవభూమి:** విధి నిర్వహణలో ఉన్న నగరపాలక సంస్థ మహిళా అధికారులపై కార్పొరేటర్ మెండి శ్రీలత భర్త చంద్రశేఖర్ విక్షణ కోల్పోయి దుర్భాషలాడుతూ గొడవకు దిగడం, దౌర్జన్యానికి పాల్పడటాన్ని నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, టీఎన్‌జీవోస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై భోజన విరామ సమయంలో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మున్సిపల్ అధికారులపై కార్పొరేటర్ భర్త అనుచితంగా వ్యవహరిస్తూ అధికారులతో గొడవకు దిగడం బాధాకరమని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ ఖండించారు. మున్సిపల్ అధికారులతో గొడవకు దిగి వారి విధులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొవిడ్ సమయంలో వారి ప్రాణాలను సైతం లెక్కపెట్టకుండా ప్రజలకు సేవలందించారని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సేవలను కొనియాడారు. రాజకీయపరమైన విభేధాలను ఉద్యోగులకు రుద్ది దురుసుగా ప్రవర్తించి దాడికి దిగడం శోచనీయమని అన్నారు. ఉద్యోగులపై దాడికి దిగితే సహించేది లేదని, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. అడిషనల్ కమిషనర్ సువార్త మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగుల నుంచి సామరస్యంగా పనులు చేసుకోవాలే తప్ప దురుసుగా ప్రవర్తించడం సరికాదని ఖండించారు. సామరస్యంగా ప్రతి సమస్యను పరిష్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలకు సేవలు అందించడమే నగరపాలక సంస్థ ఉద్యోగుల ప్రథమ కర్తవ్యమని అన్నారు. మున్సిపల్ ఈఈ రొడ్డ యాదగిరి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు అహర్నిశలు కష్టపడి ప్రజలకు సేవలందిస్తున్నారని, అలాంటి తమపై దాడులు చేయడం, దుర్భాషలాడటం సరికాదని అన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, అసిస్టెంట్‌కమిషనర్ వేణుమాధవ్, టీఎన్‌జీవోస్ పట్టణ అధ్యక్షుడు హర్మిందర్‌సింగ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు గూడ ప్రభాకర్, రాగి శ్రీనివాస్, ఉమెన్ చైర్‌పర్సన్ ఎరుమల్ల శారద, టీఎన్‌జీవోస్ జిల్లా నాయకులు సుమంత్‌రావు, తోట రామస్వామి, శంకరయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కరుణాకర్, రాజేశ్వర్‌రావు, వెంకన్న, లవకుమార్, నారాయణ, అజయ్, మంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రావయ్యా..ఉండ్రాలయ్యా

**జగిత్యాల, –నవభూమి:** నేటి నుంచి వినాయక నవరా త్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వినాయకుడిని కొలువదీర్చేందుకు భక్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగు రంగుల అలంకరణతో మండ పాలను ముస్తాబు చేయగా, విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్నాయి. అలాగే పలు చోట్ల మట్టి వినాయక విగ్రహాలు, కర్ర వినా యకులను కొలువు దీర్చేందుకు ఏర్పాట్లు చేశారు. నవరా త్రోత్సవాలను ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించుకో వడానికి పలు స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, యు వజన సంఘాలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుంటున్నాయి.జిల్లాలో సుమారు వెయ్యికిపైగా మండపాలు..జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యికిపైగా వినాయక మండపాలను ఏ ర్పాటు చేస్తున్నారు. పలు సంస్థలు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, రంగు రంగుల విగ్రహాలకు సైతం భారీగా డిమాండ్ పెరిగిం ది. గతంలో కంటే ప్రస్తుత యేడాది విగ్రహాల ధరలు పెరిగాయి. పెరిగిన ముడి సరుకుల ధరలు, కొవిడ్ ఉధృతి వల్ల రెండేళ్లుగా నెలకొన్న సంక్షో భం, కూలీల కొరత తదితర కారణాల వల్ల వినాయక విగ్రహాల ధరలు గతంలో కంటే ప్రస్తుతం పాతిక శాతం వరకు పెరిగాయి. ధరలు పెరిగి నప్పటికీ మండపాల నిర్వాహకులు తమకు నచ్చిన విగ్రహాలను కొనుగో లు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కలకత్తా, పుణే, హైద్రాబాద్ వంటి ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి విగ్రహాలను కొ నుగోలు చేసి తీసుకువస్తున్నారు. అలాగే కోరుట్ల విగ్రహాల తయారీ, వి క్రయాలకు ప్రసిద్ధిగా పేరుగాచింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం కోరుట్లకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకవెళ్తుంటారు.రూ. 500 నుంచి రూ. 50 వేల వరకు..జిల్లాలో ఒక్కో వినాయక విగ్రహం రూ. 500 నుంచి రూ. 50 వేల వరకు సైజులను బట్టి విక్రయిస్తున్నారు. రూ. 50 వేలకు మించి ఖరీదైన విగ్రహాలు సైతం కొన్ని అందుబాటులో ఉన్నాయి. అన్నింటి పైనా గత యేడాది కంటే సుమారు పాతిక శాతం ధరలను పెరిగాయి. కొన్నింటి పై న 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరగగా, మరికొన్ని డిమాండ్ ఉ న్న విగ్రహాలు పాతిక శాతం వరకు పెరిగాయి. వివిధ ఆకారాల్లో రంగు రంగుల ఎత్తయిన విగ్రహాలు అందుబాటు ఉంటున్నాయి. గత యేడాది రూ. 25 వేలకు లభించిన విగ్రహం ప్రస్తుత సీజన్‌లో రూ. 32 వేల వరకు పలుకుతోంది. దీంతో మండపాల నిర్వాహకులపై అదనపు భారం పడు తోంది. జిల్లాలోని పలు చోట్ల అర ఫిట్ విగ్రహం నుంచి 15 ఫిట్ల వరకు ఎత్తయిన భారీ విగ్రహాలు లభిస్తున్నాయి. దీనికి తోడు పూజా సామగ్రి ధరలు,



పూల ధరలు, మైక్ సెట్ సామగ్రి, మండపానికి వినియోగించే వ స్తువుల అద్దెలు పెరగడం, ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, మైక్ సెట్ అనుమతి చార్జీలు వసూలు చేస్తుండడంతో మండపాల నిర్వాహకులు ఆర్థిక ఇక్కట్లకు గురవుతున్నారు.నేటి నుంచి నవరాత్రోత్సవాలు ప్రారంభం…ఈనెల 7వ తేది నుంచి వినాయక నవరాత్రోత్సవాలు ప్రారంభం కాను న్నాయి. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో విగ్రహాల ప్రతిష్టకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగు తు న్నాయి. ఆయా గ్రామాలు, పట్టణాల్లోని వార్డులు, ప్రధాన ప్రాంతాల్లో వినాయక మండపాలు, పందిళ్లు, విద్యుత్ దీ పాలు ఏర్పాటు చేసుకున్నారు. కొందరు పీవోపి విగ్రహా ల ను ప్రతిష్టంచడానికి ప్రయత్నిస్తుండగా, మరికొందరు ప ర్యావరణ హిత గణపతి విగ్రహాలకు మొగ్గు చూపుతున్నారు. మండపాల నిర్వహణకు పోలీసు శాఖ ప్రత్యేక పో ర్టల్‌ను రూపొందించింది. తమ వివరాలను సంబంధిత పో ర్టల్‌లో నిర్వాహకులు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతీ మండపాన్ని జియో ట్యాగింగ్ చేస్తున్నారు. నవరా త్రోత్సోవాల్లో మండపాల నిర్వాహకులు పాటించిన అంశాల పై పోలీసులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. అన్ని ప్రాం తాల్లో పోలీసులు శాంతి కమిటీ సమావేశాలను ఏర్పాటు చేసి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.మట్టి గణపతులపై అవగాహన కార్యక్రమాలు..జిల్లాలో పర్యావరణ హిత గణపతి విగ్రహాలను ప్రతి ష్టించడానికి అటు అధికారులు, ఇటు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలిగించే పీఓపీ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని సూచిస్తున్నారు. ప లువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, అధికారులు, రా జకీయ నాయకులు భారీ మొత్తంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయడానికి ఏర్పాటు చేసుకుంటున్నారు.ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ, జగిత్యాల జిల్లాలో గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతియు తంగా జరుపుకోవాలి. నిబంధనలకు ప్రతీ మండప నిర్వా హకులు పాటించాలి. మండపాల వద్ద ఎటువంటి సమస్య లు తలెత్తకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలు ని ర్వహించాలి. పోలీసులు, అధికారులకు వినాయక మండప నిర్వాహకులు సహకరించాలి.మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే, జగిత్యాల పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాల్సిన అవసరముంది. సాంప్రదాయ బద్దంగా గణేష్ చవితిని జరుపుకోవాలి. ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలి. మండపాల నిర్వాహకులు నిబంధలను కచ్చితంగా పాటించాలి.

# పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా పండుగలు జరుపుకోకూడదు

**పెద్దపల్లి –నవభూమి:** పర్యావర ణాన్ని దెబ్బతీసే విధంగా పండుగలు జరుపుకోకూ డదని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అన్నా రు. శుక్రవారం కలెక్టరేట్ కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ద్వారా ఏర్పాటు చేసిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. పూర్వకాలంలో పసుపు ముద్దలతో తయారు చేసిన గణపతులను పూజించేవారని, ఆ తరువాత మట్టితో తయారుచేసిన గణపతులను ఇంట్లో పెట్టు కొని పూజించేవారనీ, ఇప్పుడు రకరకాల రంగులతో రసాయనాలతో కూడిన గణపతులను పూజిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారన్నారు. ప్రతిఒక్క రూ మట్టి గణపతులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి కార్యాలయ సిబ్బందికి మట్టి గణప తులను అందించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య ని యంత్రణ మండలి ఈఈ బీ బిక్షపతి, ఏఈ వీరేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**కరీంనగర్ –నవభూమి:** పర్యావరణాని కి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి మట్టితో తయారు చేసిన విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప ర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూ జించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్‌కు మార్, మెప్మా పీడి స్వరూపారాణి పాల్గొన్నారు.సాహితి ఫౌండేషన్ ఎన్జీవో కరీంనగర్ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని వేదం విద్య సంస్థల ఆవరణలో సాహితీ ఫౌండేషన్ బాధ్యులు సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ చేశారు. సుమారుగా 1000 మట్టి గణపతులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీవేదం విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్, స్వామి, జ్యోతి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సాహితి ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ భవన్ ఆవరణలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షు డు మారం జగదీశ్వర్‌చేతుల మీదుగా మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ చేశారు.ఆచీవర్స్ యాక్టివ్ స్కూల్, అలయన్స క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137ఎ సంయుక్తంగా వినాయక చవితి పురస్కరించుకుని, ఆచీవర్స్ పాఠశాలలో మట్టిగణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ చెర్మాల వెంకటేశ్వ ర్లు, ప్రిన్సిపాల్, పల్లవి, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొన్నారు.భగత్‌నగర్ అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల అవగాహన ర్యాలీ, విగ్రహాల పంపిణీ చేపట్టారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి పాఠశాల వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అశోక్‌నగర్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సేవాసమితి ఉపాధ్యక్షుడు రాచమల్ల కిరణ్‌కుమార్ 150 విగ్రహాల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచమల్ల భద్రయ్య, పాల్తెపు శ్రీనివాస్, పాల్గొన్నారు. 35వ డివిజన్‌లో కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేశారు. 3వ డివిజన్ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆర్పీ సభ్యుల తో కలసి విగ్రహాలను పంపిణీ చేశారు. రావూస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్ రావు, సీఈవో నితిన్‌రావు, ప్రిన్సిపల్ రహమాన్ పాల్గొన్నారు. వీహెచ్‌పీ కార్యాలయంలో కార్పొరేటర్ కుర్ర తిరుపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మెహ ర్‌నగర్‌లోని వింధ్యావ్యాలీ పాఠశాలలో మట్టి విగ్రహా ల పంపిణీని చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశరావు ప్రా రంభించారు. పారమిత విద్యాసంస్థలో జరిగిన ముం దస్తు వినాయక చవితి వేడుకల్లో చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, రమణ, వియుఎం ప్రసాద్, హనుమంతరావు పాల్గొన్నారు.సుభాష్‌నగర్: మంకమ్మతోట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బూర్ల విద్యాసాగర్, కార్యదర్శి అంబటి రవీందర్‌రాజు, కోశాధికారి పాత విశ్వనాథం, సభ్యులు పాల్గొన్నారు. నారాయణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యం లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్, ఫౌండేషన్ అధ్యక్షుడు కనపర్తి ప్రదీప్‌కుమార్, కార్యదర్శి బజ్జూరి భూమే శ్వర్ తదితరలు పాల్గొన్నారు.భగత్‌నగర్: చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీ తెలుగు వారి ఆ?ధ్వర్యంలో మట్టి వినాయకులను తయారు చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, చీఫ్ కో–ఆర్డినేటర్ నలుమాచు చంద్రశేఖర్ పాల్గొన్నారు.కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం టి ఆనందం, విద్యార్థులు పాల్గొన్నారు.సైదాపూర్: సైదాపూర్ మోడల్ స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ పిన్సిపాల్ పర్వానా, విద్యార్థులు పాల్గొన్నారు.తిమ్మాపూర్: మండల కేంద్రంలోని మోడల్ పాఠ శాలలో విద్యార్థులు వినాయక చవితి పండుగ సంద ర్భంగా వివిధ ఆకృతుల్లో తయారు చేసిన మట్టి గణపతులను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మానకొండూర్: మండలంలోని ఊటూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం గ్రామస్థులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. గ్రామంలో విద్యార్థులు ఇంటింటా తిరుగుతూ మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని కోరారు.

# జిల్లాలో ఐటీ కారిడార్



**పెద్దపల్లి–నవభూమి:** జిల్లాకు కొన్ని ఐటీ పరిశ్రమలను తీసుకవచ్చి కారిడార్‌ను ఏర్పాటుచేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆలోచన చేస్తున్నారు. ముందుగా పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజవర్గాల్లో స్కిల్ డెవలప్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రామగుండంలో ఇటీవలనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి స్కిల్ డెవలప్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని సుల్తానాబాద్‌లో స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ శాఖాధికారులు స్థల సేకరణ చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సైతం స్కిల్ డెవలప్ సెంటర్‌ను తమ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ఇదివరకే మంత్రిని కోరారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్కిల్ డెవలప్ సెంటర్‌కు సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రీనగర్‌లోగల సర్వే నంబర్ 228లో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. అలాగే పట్టణంలోని సర్వే నంబర్ 779, 229లో కూడా ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించారు. సుల్తానాబాద్ పట్టణం రాజీవ్ రహదారిని ఆనుకుని ఉంది. అలాగే పెద్దపల్లిలో రైల్వే జంక్షన్‌తో రైల్వే కనెక్టివిటీ, అటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం సమీపంలోనే ఉండడంతో శాస్త్రీనగర్‌లోనే స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పది ఎకరాల స్థలం ఉండడంతో భవిష్యత్‌లో ఆ స్థలాన్ని ఐటీ కారిడార్‌కు ఉపయోగించుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచన చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కావడంతో పలు ఐటీ కంపెనీలకు తీసుకవచ్చి స్థానికంగా ఉండే నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు అమెరికా, దక్షిణ కొరియా, దావోస్‌లలో పర్యటించారు. రాష్ట్రంలో పలు ఐటీ, సంబంధిత కంపెనీలను ఏర్పాటుచేసేందుకు ఆయా సంస్థలకు ముందుకు వచ్చాయి. సుమారు 36వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.నిరుద్యోగులపై ఆర్థిక భారం..జిల్లాలో అనేక మంది బీటెక్, డిగ్రీలు, పీజీలు చేసి చదువుకు తగ్గ ఉద్యోగాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఐటీ, ఇతర ఉద్యోగాల కోసం హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవాలంటే ఆర్థికభారం అవుతున్నది. దీంతో కొద్దిరోజుల పాటు శిక్షణ పొంది, ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తిరిగి స్వగ్రామాలకు వస్తున్నారు. డిగ్రీలు పూర్తిచేసిన తర్వాత నైపుణ్య శిక్షణ ఇస్తే సులువుగా ఉద్యోగాలు సాధించే అవకాశాలుంటాయి. అందుకే జిల్లాలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ కేంద్రాల ద్వారా ఐటీ, తదితర ఉద్యోగాలు పొందేందుకు కావాల్సిన శిక్షణతో స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. మంథనిలోనూ ఒక స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో మంత్రి ఉన్నారు. ఇందుకు కావాల్సిన స్థల సేకరణ కోసం రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. సుల్తానాబాద్ శాస్త్రీనగర్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఐటీ కారిడార్‌కు కలెక్టర్ కేటాయించారు. మరికొద్ది రోజుల్లో స్కిల్ డెవలప్ సెంటర్‌ను మంజూరు చేయనున్నారని ఎమ్మెల్యే విజయమరమణారావు పేర్కొన్నారు.

# రావయ్యా.. గణపయ్యా



**సిరిసిల్ల–నవభూమి:** ఏ శుభ కార్యమైనా ముందుగా వినాయకుడి పూజతోనే ప్రారభమవుతుంది. అలాంటి ఏకదంతుడి పండుగంటే అందరికీ సంబరమే. శనివారం వినాయక చవితి సందర్భంగా ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. తొలిపూజలు అందుకునే గణపయ్యను కొలిచేందుకు పల్లె నుంచి పట్టణం వరకు వాడవాడనా మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తొమ్మిది రోజులపాటు పిల్లలు పెద్దలు ఎంతో నిష్ఠతో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించనున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలకు జరుపుకోవడానికి యువత, నిర్వాహకులు పోటీ పడ్డారు. ఉత్సవాల కోసం ఖరీదైన మండపాలు, భారీ విగ్రహాలను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. విఘ్నాలు తొలగించే వాడిగా ఏ పని మొదలు పెట్టినా విఘ్నేశ్వరుడిని ధ్యానించడంతోనే మొదలయ్యే సంప్రదాయం భూలోకంలేనే కాదు.. దేవలోకంలోనూ ఉన్నట్లు చెబుతారు. వేదాలకు ఆది స్వరూపమైన 'ఓంకార' రూపమే గణపతిగా భావిస్తారు. పంచభూతాలకు సంకేతంగా వినాయకుడు పూజలు అందుకుంటాడు. దక్షిణాయానంలో తొలి పండుగగా వినాయక చవితిని జరుపుకుంటారు.బొజ్జ గణపయ్య ఖర్చు రూ.10 కోట్ల పైనే జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రోత్సవాల ఖర్చు భారీగానే ఉంది. దాదాపు ఐదు వేల భారీ విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. ఉత్సవాల కోసం రూ.10 కోట్ల పైగానే నిర్వాహకులు ఖర్చు చేయనున్నారు. సిరిసిల్ల వేములవాడలోనే 3 వేల విగ్రహాల వరకు ప్రతిష్టిస్తే ప్రతీ గ్రామంలో ఐదు నుంచి పది వరకు ఏర్పాటు చేయనున్నారు. విగ్రహాల కోసం సంఘాలు రూ.45 వేల నుంచి 3 లక్షల వరకు ఖర్చు చేస్తున్నాయి. మండపాల కోసం అదనపు ఖర్చు కూడా ఉంటుంది. మహారాష్ట్ర, నాందేడ్‌తోపాటు హైదరాబాద్, ప్రాంతాల నుంచి విగ్రహాలను తీసుకొస్తున్నారు. మట్టి విగ్రహాలను కూడా ప్రతిష్ఠించనున్నారు. ఈసారి విగ్రహాల ధరలు కూడా 20 శాతం వరకు పెరిగాయి. ఇళ్లలో కొలువుదీరనున్న చిన్న వినాయక విగ్రహాలను మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. వివిధ ఆకృతుల్లో ఉండే విగ్రహాలు రూ.300 నుంచి రూ.2 వేల వరకు ధర పలుకుతున్నాయి. మరోవైపు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశాయి.ఉత్సవాలపై పోలీసుల దృష్టి జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. రాత్రి పది గంటల తరువాత సౌండ్ సిస్టమ్‌ను నిలిపివేసే విధంగా ఆదేశాలు ఇచ్చారు. మండపాల వివరాలను ఇప్పటికే సేకరించారు. వినాయక ఉత్సవాల ప్రారంభం నుంచి చివరి వరకు పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించారు. పలు సూచనలు చేశారు. నిమజ్జనం రోజున కూడా క్రమపద్ధతిలో వెళ్లడానికి ముందుగానే సీరియల్ నంబర్లను కేటాయిస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవడానికి సూచనలు చేస్తున్నారు. గణేష్ మండపాలను ప్రజారవాణా, ఎమర్జెన్సీ వాహనాలను ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వద్ద 24 గంటలు వలంటీర్లు ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, డీజేలు కాకుండా చిన్న స్పీకర్‌లను పోలీసుల అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచనలు చేశారు.పూజకు ఇలా సిద్ధం కావాలి..వినాయకుని పూజ కోసం 21పత్రులను సిద్ధం చేసుకోవాలి.